ఓం శ్రీసద్గురునారాయణాయ నమః

దత్తమూర్తి తత్త్వశతకము



ఇది సకలపాపహరంబైనట్టి కృష్ణానదీదక్షిణతీరంబున పుణ్యనిధియై వెలయుచున్న మంగళాద్రికి సమీపంబున పెద్దలచే పొగడొంది కలియుగ కైలాసంబన నొప్పుచున్న కంతేటిగ్రామంబున నిర్మితంబైన సద్గురు మందిరమందు మూలపీఠంబుగా ప్రతిష్ఠింపబడియున్న దత్తాత్రేయ స్వాములవారికి అంకితముగా జెప్పి అర్పింపబడినది.

గ్రంథకర్త

ఏ ను మ ల్లి సూ రా రె డ్డి.

1932

 [దీని వెల 0-1-0

ఉపోద్ఘాతము

శ్రీ మానవ [illegible] మనుజ శ్రేష్ఠులారా !

సుందరమైన [illegible] నానా [illegible] శ్రేష్ఠులకు [illegible] ముచే ధన్యులై [illegible] పద్యములు [illegible] సుందరముగా [illegible] సాష్టాంగ నమస్కారము [illegible] నేను [illegible] మానవులు [illegible] నోయి [illegible] కల్పితము చేత [illegible] యీ సంసారమునందు తాపత్రయమును పొందచే [illegible] [illegible] వేదాంతమును చెప్పెదను. అయితే [illegible] యున్న మానవకోటి [illegible] కున్నూ వేదస్వరూపులుగానే యున్నారు. వేదాంతము [illegible] లేదు. ముఖ్యముగా [illegible] కాలంబుల [illegible] కందరికిన్ని వేదాంతము [illegible] యున్నది. మన్మతస్థుల కందరికిన్ని వేదాంతమే స్వరూపమై యున్నది. నవభాషకులకున్నూ వేదాంతమే పారముగా యున్నది.

చూడచూడ జగమంతయు వేదాంతముతో నిండియున్న దని ప్రత్యక్షముగా జెప్పవచ్చును. ఎందువల్ల ననగా నొకయింటిలో నొక మనిషి చనిపోయినప్పుడు యా గృహస్థులందరు యా చచ్చిపోయిన పీనుగపై బడి గొంతులు పోవునట్లు యేడ్చుచుండగా నిరుగుపొరుగు స్త్రీ పురుషులందఱు వచ్చి యా యేడ్చువారికి యేబోధ చెప్పుదురో అదియే స్వచ్ఛమైన వేదాంతమని చెప్పబడును. ఆమధురమైన వాక్కులచేత యాయింటివారి ఘోరదుఃఖతాపమును ఘడియలో జల్లార్చుచున్నారు గదా! అయితే వారచ్చట బోధించిన పల్కు లేవనగా?

ఈ జగమంతయు బొమ్మలాటయని మీరెరుగరా? ఈ శరీరము లన్నియు నీటిమీద బుగ్గలు కావా? అజ్ఞానముచే నిజమని నమ్ముచుందుమే కాని ఒక్కరొకరికి సంబంధమెక్కడిది? ఇదివరకు మనమందర మిట్లెన్ని జన్మము లెత్తితిమో, యిక నెన్ని జన్మము లెత్తవలయునో మనకు తెలియునా? పుట్టుటయు చచ్చుటయు జీవునకిదియే పనిగదా! పాతచొక్కాను తీసివేసి క్రొత్త

చొక్కాను వేసుకొన్నట్లు ఆ ప్రభువున్నా యీ శరీరంబును తీసివేసి వేరొక శరీరంబును ధరించుచుండును. ఆయన దేహమందున్నంతసేపు అన్ని ఆటపాటలును గలవు. ఆయన లేకున్న యీశరీరము గవ్వకైనను పనికివచ్చునా? ఇదియంతయు మాయయని తెలియదా? మనమందర మున్నా మొన్ననో యొక్కనాడు చచ్చిపోవు వారమే నైయున్నాము. ఈవేళ యింటిలో రేపుమంటిలో యుందుము. మూన్నాళ్ళ ముచ్చటకు లేనిపోని యాశలు పెట్టుకున్నాము. కుమ్మరివాడు చేసినకుండయెంతో యీ దేహముకూడా అట్టిదే కదా! ఎప్పుడైనను యీకుండ పగిలి పొయ్యేదే కదా! చచ్చిపోయినవారి కేడ్చుట కంటె పిచ్చితన మిక నేమున్నది? రామకృష్ణా ద్యవతారము లస్తమించియు పోలేదా? హరిశ్చంద్ర నల మాంధాత చక్రవర్తు లందరేరి? మన మెరిగినంతలో మన కంట్లె యెదుట మనవా రెందరు పోయిరి? యెంత యేడ్చినను చచ్చిపోయినవారు మరల లేచిరారు గదా! యని యీ పావనస్వరూపమైన బోధను జెప్పుదురు. ఈ బోధ యెంతసారవంతమై యున్నది? అట్టిమహాదుఃఖమును నిమి

పములో చల్ల జేసినది గదా ? ఈబోధ తెలియని పంచ ములుగూడ యుండరు. దుఃఖము గలిగిన యీబోధచేతనే సర్వులు మాన్పుకొనుచున్నారు. అనగా జగత్తును నిజముగా భావించుటే సకలదుఃఖములకును కారణమగుచున్నది. జగత్తు వృత్తిది. స్వప్నవత్తని యెరుంగుటే ఆనందమునకు కారణమగుచున్నది. ఈజగత్తు వృత్తదని యెరింగిన వారే పెద్దలు. అట్టివారి చెంతజేరి యిట్టి యథార్థబోధను మనంబున దృఢంబు జేసుకొనుటే వుపదేశమని చెప్పబడును. కోటిజన్మములకైనను యీబోధ పెద్దలవలన యెరుంగవలెను. జీవుడు తరించవలెను. సుఖపడువారు నమ్మెదరు, దుఃఖపడువారు నమ్మరు. జ్ఞాని యెరుంగును, అజ్ఞాని యెరుంగడు. నమ్మినవారికి సొమ్ము, నమ్మనివారికి దుమ్ము. సర్వమానవులును తమకు తెలిసిన వేదాంతమును తాము స్వానుభవంబునకు దెచ్చుకొని మహాత్ములవలన విని సుఖానుభవము పొందుదురు గాక యని పదివేల నమస్కారములు చేయుచున్నాము.



(ఓం)

శ్రీసద్గురుమూర్తయే నమః

దత్తమూర్తి తత్త్వశతకము.

———:o:———

గీ. శ్రీయు శంకరి వాణియు చెలులుగాఁగ
సత్యవైకుంఠ లోకాలు స్థలముగాఁగ
చెలఁగునీదివ్యకాంతికి జేతు శరణు
ధాత్రి సత్కీర్తికంతేటి దత్తమూర్తి. 1

గీ. కవియుఁగాదంచు నెంచకు కన్నతండ్రి
కవనమేటికి నిన్నేడ కలుషహరణ
మూగినత్రికి నివ్వవే ముక్తి నీవు
ధాత్రి సత్కీర్తికంతేటి దత్తమూర్తి. 2

గీ. జగములన్నియు సృష్టించు స్వామి నీవె
మాకు దేహంబు నిచ్చిన మహాత్ముడ నీవె
అనుచు తెలియని మాంత్రికులన్న గాను
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 3

గీ. నాకు శ్రీకాశియాత్రాన నలరినావు
నేడు మాగ్రామమందున నిలచినావు
గాన మాపురి కెండన కాశియయ్యె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 4

గీ. చచ్చిపోయిన కాశిలో జావవలెను
జచ్చినస్త్రైన కంతేట జావవలెను
అనెడి పెద్దలవాక్యంబు లాయె నిజము
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 5

గీ. జపతపధ్యాన మీడని సాధువరులు
భజనపూజలు వీడని భక్తవరులు
గలుగు నీమఠము జూడని కన్ను లేల
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 6

గీ. తులసిపూలత ల్బావులు స్థలవిధంబు
సకలఫలతరు శ్రేణుల చందనము
పూర్వపుణ్యాశ్రమంబుల బోలి వెలసె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 7

గీ. తత్త్వసభ ల్హరికథ ల్శాస్త్రపఠన
వివిధవాద్యంబు లొప్పు నైవేద్యములును
మంగళము వెలయు నీ మఠమునందు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 8

గీ. మఠమునకు నొప్పు దేవళ మనగ నొప్పు
ఆశ్రమ మనగ నొప్పు మందిర మనగ నొప్పు
అన్నిటికి నొప్పు నీమఠమందు మహిమ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 9

గీ. దత్తటన్నను తత్తన సత్తటన్న
అక్షరంబన్న నీపేరు లగును గాన
వృత్తమంబంచు బిల్తు రీదత్తపదము
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 10

గీ. మూడుమూర్తులు నీవెయై మొనసినావు
వేదములు నాల్గు కుక్కలై వెలసినావు
భక్తులనుగావ నవతార మెత్తినావు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 11

గీ. నీదుపేరన్న హింస నహింసయయ్యె
నీదుధ్యానంబుచే పాపి సాధువయ్యె
నీవు నిలచిన యచ్చోటు నిధియుగాదె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 12

గీ. శివుడె మాదేవు డన్నట్టి శైవులకును
విష్ణుమాదేవు డన్నట్టి వైష్ణవులకు
నిన్నుజూచిన వైరంబు లన్నిపోవు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 13

గీ. వక్రశక్తిచె పుట్టింతు వందుఁ జగము
వృద్ధిక్షీణంబు రెంటిచే పొందుచుండు
మూఢు లీమూఢు గానక ముఖములందుఁ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 14

గీ. ఆరుచేతులు నీకున్న యర్థమేమి
చేతులనుబట్టు నాయుధ శ్రేణియేమి
నీదుచిత్రంబు శిష్యుల బోధకొరకె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 15

గీ. పుడమి నద్వైతభావంబు భోరుకొల్పి
జీవుడే దేవుడౌనట్టి త్రోవ చెల్పి
గురువుపీఠంబులో ముందు గురువుగావె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 16

గీ. నాటి కనసూయ దేవియు నత్రిమౌని
కనియు పెంచియు మిమ్ముల గాంచినారు
మేము గంటిమి మరల మిమ్ము నిచట
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 17

గీ. చేతులారంగ మీపూజ జేయునట్లు
నోరు నొవ్వంగ మీకీర్తి నుడువునట్లు
జ్ఞానమిచ్చియు మమ్మేలు కరుణజూచి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 18

గీ. జన్మలకు నెల్ల మానవ జన్మ మేలు
అందు పురుషుడై పుట్టుట యరుదటండ్రు
అన్నిటికి నీదు భక్తుండు నధికుడౌను
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 19

గీ. ఇలను మానవ జన్మంబు నెత్తుఫలము
మోక్షపదవిని పొందుటే ముఖ్యమగును
అట్లుగాకున్న మానవు డెట్లుయగును
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 20

గీ. ప్రజలుయెల్లరు రాజుల పదవిగోరు
ప్రభువులెల్లరు దేవేంద్ర పదవిగోరు
దేవతలుయెల్ల నీపాద సేవ్యులైరి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 21

గీ. నరులయాయువు వేల్పుల కగుదినంబు
వేల్పులాయువు బ్రహ్మకు బోలుఘడియ
బ్రహ్మప్రళయంబు నీకొక్క నిమిషమండ్రు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 22

గీ. పొరుగువారికి సుఖమంచు నిరుగువారు
నిరుగువారికి సుఖమంచు పొరుగువారు
గాంచుచేగాని సౌఖ్యంబు గలదె జగతి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 23

గీ. బలముగలవాడ రూపంబు గలుగువాడ
ననుచుయత్నాను లెప్పుడు నహాము జెందు
బలమురూపంబు నిదంచు దెలియతరమె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 24

గీ. పుట్టిపోయిన వారెల్ల పుట్టియున్న
వార లికపుట్టి రానున్న వారలెల్ల
మంటినోలేక మంటనో మగ్గువారె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 25

గీ. కూడు లేకున్న పుత్రులు కూలుచున్న
నెవరు లేకున్న జాడ్యంబు నిండుకున్న
మరువ రెప్పుడు భక్తిని ధీరవరులు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 26

గీ. అగ్ని గాల్చును పీనుగై నయిన వెనుక
గర్భమును గాల్చు జఠరాగ్ని కాలమెరిగి
బ్రతికి నన్నాళ్ళు దుఃఖంబు పట్టికాల్చు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 27

గీ. దైవమే లేడటంచు తిరుగు నొకడు
వున్న జూపింపు మటంచు నురుకు నొకడు
సూర్యు డుండియు గ్రుడ్డికి జూడబడునె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 28

గీ. గుడియు గోపుర తటాక కూపములును
అన్నసత్రంబు లశ్వర మాదియైన
పనులు పుణ్యంబులై యొప్పు మానవులకు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 29

గీ. జారచోరంబు జూదము దర్పహార్ద్య
మద్యపానంబు హింసయు మత్సరాది
పనులు పాపంబులై యొప్పు మానవులకు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 30

గీ. పుణ్యములఁ జేయ సిరితోడ పుష్టి జేయు
పాపముఁ జేయ దారిద్ర్య పరుని జేయు
రెంటితోఁ గూడు జీవులు మంటపాలె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 31

గీ. ధనము సేనలు రాజ్యంబు ధరణిపతులు
తల్లిదండ్రులు స్నేహిత దారసుతులు
చెడును పరమార్థ చింతన చెడనిపదవి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 32

గీ. సార్థకంబుచు సాధుల సంఘములను
గూర్చి భోజన పానాదు లిచ్చువారు
దాటనేర్తురు దుఃఖాబ్ధి దాటరోరులు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 33

గీ. పెద్దలను గూడి నేయింట పంక్తి దీర్చి
విందుఁ గొనరించు నాపుణ్య మందిరమున
మోక్షకామార్థ ధర్మంబు మురియుచుండు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 34

గీ. కర్మ మొడిగట్టి కోరిక గట్టునెపుడు
జన్మ మీడేర్చు నిష్ఠకు సమయమీదా
అందరికి దీరు కాలుండుం పుందు నిల్వ
ధాత్రి సత్కీర్తి కాంతేటి దత్తమూర్తి. 35

గీ. సతియు పతి నిద్ర లేకనై జరుగుచున్న
స్వర్గ మచ్చటనే యుండు సత్యముగను
అట్లుగాకున్న నరకంబు నచటనుండు
ధాత్రి సత్కీర్తి కాంతేటి దత్తమూర్తి. 36

గీ. తీపులకు నెల్ల బ్రహ్మంబు తీపియగును
అంతకంటెను కనకంబు నధిక తీపు
స్త్రీలమాటల కేతీపు బోలదండ్రు
ధాత్రి సత్కీర్తి కాంతేటి దత్తమూర్తి. 37

గీ. విషముజంపును తినిన వెనుకనరుని
విషయ మటుగాక చూచిన వెంట జంపు
విషములకు నెల్ల విషము విషయచింత
ధాత్రి సత్కీర్తి కాంతేటి దత్తమూర్తి. 38

గీ. తనువుజాడ్యంబు తొలఁగించు దివినయోగ్యు
మనముజాడ్యంబు తొలఁగించు దనవలయు
అమృతమునిచ్చి సద్గురు డట్టి పెద్ద
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 39

గీ. గురుడు విష్ణువు బ్రహ్మంబు గురుడు హరుడు
గురుడె పరతత్త్వము దేవుండు గురుడె యనుచు
గొల్చుశిష్యుని కెంత యీమోక్షమనగ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 40

గీ. గుణముల కతీతంబు గాయనంగ
రూపముల కతీతంబు రూయనంగ
గురువుయుగ్మంబు నిర్గుణ నిరుపమమ్యె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 41

గీ. గురుని కెదురించి కోపించు క్రూరమతుడు
గురుని కెదురేగ పొంగరా కుచ్చితుండు
యెన్నిజన్మాల కీమోక్ష మెరుగబోడు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 42

గీ. రాజ్యముల నెల్ల పాలించు రాజు నైన
ధరణి రక్షించు నవతార పురుషు లైన
గురుని పాదంబు దాసులై కొల్వవలయు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 43

గీ. తండ్రిరూపంబు బిడ్డకు తల్లి జూపు
నల్ల జూపించు శిష్యుని శాస్త్ర గురువు
అట్టిశక్తియు లేకున్న నార్యుఁ డగునె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 44

గీ. చెప్పువారలు లేకనే చెడెను జగతి
చెప్పినను వినక లోకంబు చెడెను కొంత
వినుట చెప్పుట రెండున్న వెలయు సుగతి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 45

గీ. స్వప్నవరుకిచ్చి కూతుని సంతసమున
పెండ్లి జేసియు మేల్కాన నింటనుండు
కుమతి యుపదేశ మప్పుడే గురుని జేరు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 46

గీ. సాధువైనట్లు సాధుల మోదకున్న
గురుడయైనట్లు గురువుల దరుమకున్న
తన్నుగన్నట్లు నెవ్వరి తన్నకున్న
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 47

గీ. కమలమునుబోలు ముఖంబు కాంతియొప్పి
చల్లదనమైన మాటలు శాంతమొప్పి
కత్తెరసమంబు మనము కపటికుండు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 48

గీ. జగతివాసన విడచి సత్యముగను
పట్టుగల్గియు నిజమైన భక్తియుండ
గురువుగా వచ్చి యీశుడు జేర్చు ముక్తి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 49

గీ. ధనము ధనమగాని వైరాగ్య ధనముగాక
సతియు సతిగాని శాంతము సతియుగాక
సుతుడు సుతుడగాని జ్ఞానంబు సుతుడుగాక
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 50

గీ. మత్స్యమై పుట్టి జాలారి మరణభయము
మృగముగా బుట్టి బోయల మృత్యుభయము
సురల నసురులు మృత్యుగా సుఖము నెచట
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 51

గీ. ముట్టులో బుట్టి రాజులు మానులు ఘనులు
ముట్టురక్తంబు నిక్షితి మూల మరయ
ముట్టు నాశించు జీవేడ మోక్షమేడ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 52

గీ. జీవునకు రణము దేహంబు చేరిచూడ
అన్నమౌషధమా బట్టగాను కల్గు
వ్యాధిగల నరుని కానంద మొందు గలదు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 53

గీ. మావిలో కొన్ని గ్రుడ్డులో మఱియు కొన్ని
చెమటలో కొన్ని జీవులు జన్మమెత్తు
యిట్టి చిత్రంబు నొక్కరు నెరుగరైరి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 54

గీ. దారయీషణ పశువుల దగిలియుండు
పుత్రయీషణ మృగముల పొందియుండు
ధనముయీషణ నరులకు దగిలియుండు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 55

గీ. అబ్ధిలో బుట్టి పోయెడి నలలవైన
లెక్కబెట్టెడి మాన్యుండు జిక్కవచ్చు
ఎప్పుడెత్తిన జన్మాలు చెప్పతరమె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 56

గీ. అగ్నిలో దుమికి శలభంబు లణగజచ్చు
నరులు తాపాగ్నిలో బడి నాశమైరి
లేదు నీరెంట భేదంబు లేశమైన
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 57

గీ. జన్మకలదంచు పల్కును శాస్త్రమొకటి
లేదు లేదంచు నొక్కటి వాదులాడు
జన్మ మెటుకోను మోక్షంబు గనకయున్న
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 58

సీ. సతియు సుతులెల్ల బాహ్యసంసారమగును
కామమోహాదు లంతర కాపురంబు
జీవు డీరెంటి బాయక చింత విడడు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 59

సీ. ధరను సత్యమె జీవుల తల్లియగును
పుడమి జ్ఞానంబె జీవుల తండ్రియగును
వారి జంపిన ఫలంబె హీరిజంప
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 60

సీ. తారలను సూర్యకిరణము లూహ్వరిపచ్చి
మంచుబిందువు లెన్నైన నెంచవచ్చు
జీవగణముల లెక్కించ చెల్లదగునె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 61

సీ. బాహ్యసంసారము న్మందు బాయలేక
మనసునిగ్రహ మొందించు మార్గమెల్ల
అగ్నితో నగ్ని చల్లార్చు నట్లుగాదె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 62

గీ. కొల్లగానదియెల్ల నాత్మనే కోరిచూడ
తిట్టగదియెల్ల నాత్మనే తెలిసిచూడ
తన్ను తా మరచుటే హింస దారియయ్యె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 63

గీ. రాజ్యములేక నేరతి రాజయగును
బ్రహ్మమెరుగక నెట్లగు బ్రాహ్మణుండు
రాజ్యముండిన నెవడేని రాజుగాడె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 64

గీ. వైద్యశాస్త్రంబు చదివిన వ్యాధిబోను
వేదముల్జదువ బ్రహ్మత్వ మెపుడు రాదు
మందు దిన్నట్లు అనుభవ మొందవలయు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 65

గీ. పులిని మొగరించి కత్తిచే బొడుచువారు
రాజులను జంపి రాజుగా రాచవారు
మనసుతో బోరి చంపిన మహానిసుతులు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 66

గీ. మూర్ఖులకు పుణ్యకర్మంబు ముఖ్యమగును
భక్తులకు సగుణ ధ్యానంబు పరమధనము
జ్ఞాని పరమాత్మ నేనంచు బూనుచుండు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 67

గీ. నదిని దాటించు నావలు నట్టిరీతి
ధ్యాననిష్టలు దుఃఖాబ్ధి దాటజేయు
నిష్ట లేకున్న మోక్షంబు నెట్లు జేరు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 68

గీ. హంసయుండు నొకటి యందముగను
హంసగాదె జగము లన్నినడపు
హంస నెరుగ పరమహంస యతడె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 69

గీ. తాత కేరీతి కఱ్ఱయు తారకంబొ
తద్విధంబున జగముండు తారకమున
తారకమునగాదె ఋషులు ధన్యులైరి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 70

గీ. తారకమె మూలంబు ధరణి కెల్ల
తారకముచేత సర్వంబు దిరుగుచుండు
తారకమె లేనిచో లోకతతులు గూలు
ధాత్రి సత్కీర్తి కెంతేటి దత్తమూర్తి. 71

గీ. కాయమనుపురము జీవుని కాపురంబు
మంత్రులనుగూడి రాజ్యంబు మనుపుచుండు
యిట్టివివరంబు చక్కగా నెరుగ ఘనుడు
ధాత్రి సత్కీర్తి కెంతేటి దత్తమూర్తి. 72

గీ. వెలుగుతోసాటి జ్ఞానంబు వెలుగుచుండు
అంధకారంబు నజ్ఞాన మనగ జెల్లు
వెలుగు జూపిన చీకటి వెళ్ళకున్న
ధాత్రి సత్కీర్తి కెంతేటి దత్తమూర్తి. 73

గీ. దేహమే నే ననుట తెలివిగాదు
దేహిగా తన్ను తెలియు తెలివిగాదు
దేవుడనుయంచు గాంచిన తెలివి తెలివి
ధాత్రి సత్కీర్తి కెంతేటి దత్తమూర్తి. 74

గీ. ఆకలియు దప్పి ప్రాణధర్మంబులగును
ముదిమి బాల్యము దేహంబు ముఖ్యగుణము
ఆత్మకేగుణము లేదని వేత్తయెరుగు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 75

గీ. దేహములు నాల్గు జీవికి నెల్పుశ్రుతులు
స్థూలదేహంబు నందరు జూచునదియె
కడమమూడును యీరీతి గాంచు వేత్త
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 76

గీ. జడము నన్నృతదుఃఖంబు జగతిరూపు
జ్ఞాన మానంద సత్యంబు నాత్మరూపు
దేని పొందిన జెందు నద్దానిఫలము
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 77

గీ. వర్క దేహిని దేహంబు వరచిచూడ
అన్నిదేహంబు లాదేహ మట్లుగాదె
కులములెచ్చట గాన్పించె గుణముగాక
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 78

గీ. దృక్కు-దృశ్యంబు రెంటికి తొలుతమాయ
బంధమునుగూర్చె నెట్లనో పాఱిపోము
ముడిని గనలేక పెద్దలు ముసలుత్రైరి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 79

గీ. ముసరుకున్నారు పెద్దలు ముడినివిప్ప
విసుగుజెందిరి కొందరు వ్యసనపడిరి
మూలమాయ నెఱింగి మ్రొక్కక వీడునా
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 80

గీ. మాట లణచెను రణము నోటబుట్టి
దృష్టి భోగాళ్లు కంటికి పోరులుబుట్టి
కోరికలు బుట్టి మోక్షంబు జెరచునిట్లు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 81

గీ. స్వస్వరూపంబు జ్ఞానము భాసెనేని
అహము జెందియు సంసార మందుబడును
కొండపైనుంచి ద్రొబ్బిన గుండుగతిని
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 82

గీ. చూచుదానికి సర్వంబు చూడఁబడును
చూచునది తన్ను తా నెన్న చూచుకొనదు
చూచుదానిని తా జూడ దోచుపరము
ధాత్రి సత్కీర్తికం తేటి దత్తమూర్తి. 83

గీ. అదియు ముక్తికి మార్గంబు నిది యటంచు
పల్కుచుందురు యెందున ఫలము లేదు
ఆత్మయందున లీనమౌ టదియె ముక్తి
ధాత్రి సత్కీర్తికం తేటి దత్తమూర్తి. 84

గీ. సూర్యకాంతియు గృహాలందు జొరగలేదు
గగనమునుజూడ రాతిలో గానరాదు
ఆత్మయుండును యన్నిటియందు నిండి
ధాత్రి సత్కీర్తికం తేటి దత్తమూర్తి. 85

గీ. పాలుపాలందు నీలును నీలయందు
గలుపనేమియు కష్టంబు గలుగనట్లు
శివునిరూపంబు జీవుని జేయవచ్చు
ధాత్రి సత్కీర్తికం తేటి దత్తమూర్తి. 86

గీ. జీవదేవుల దూరంబు చేరిమూడ
సుషుప్తిజాగ్రిత కెంతరమో సదియునింకె
సమములు గిరు లక్షణంబులో మ సధములకును
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 87

గీ. తొలుత బ్రహ్మాండంబులో జీవి గలిగినట్టి
యనెడి సంసిహా ముక్కటి నదుల కుంను
పావనంబైన నిటిలో గాదె పొందిబుద్ధి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 88

గీ. మర్కటము పట్టు మార్జాల మట్లుగాను
భ్రిమరకీటక న్యాయంబు సరణిజూచి
తెలిసి గురుశిష్యు లెల్లరు వెలయవలయు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 89

గీ. అష్టసిద్ధులు నందరి యందుగలవు
దుర్గుణంబులచే నవి దూరమయ్యె
సద్గుణుండైన వెంటనే సత్యమగును
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 90

గీ. వాచ్యమైయున్న గురుండె శిష్యుడగును
అనుభవమందు శిష్యుడే యగును గురువు
మాటలిచ్చును మోక్షంబు మనసుగాక
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 91

గీ. విత్తనమునుండి వృక్షంబు వెడలునట్లు
వెలయునీలోక మెద్దాన వెడలె నిల్లు
అట్టిక్షితిమూల మేదియో నదియె ముక్తి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 92

గీ. జలములో నుప్పు లీనమౌ నెళవుగాను
సర్వజగమెల్ల దేనిలో సమయు తుదకు
నట్టివస్తువు నేదియో నదియె పరము
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 93

గీ. ఆత్మలో బుట్టె నీజగ మరసిచూడ
ఆత్ముడే మరల కామించె నట్టిజగము
కన్నసుతజూచి మోహించు కరణిగాదె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 94

సీ. మాయ గొప్పది నల్లని చాయనుండు
గాంచితి మేమ టందురు కాయమందు
మూలకెరుగ జగంబె మూలమాయ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 95

సీ. లోకులకు నిద్ర జ్ఞానికి జాగ్రతగును
జగతి జాగ్రత జ్ఞానుల కగును నిద్ర
స్వానుభవు డెరుగు నిరెంటి సారమహిమ
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 96

సీ. మన్ను నొక్కటి కుండలు నన్నియయ్యె
కనక మొక్కటి సర్వభూషణములయ్యె
ఆత్మనొక్కడే ప్రపంచ మంతయయ్యె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 97

సీ. విదుషు తాలేచు నిష్టను విడచికొంత
విద్వరుం డొరులచే నిష్ట విడచుకొంత
విద్వరీయుండు పీనుగ విధమునుండు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 98

గీ. మతములన్నియు వేరగు మార్గమొకటె
సాధనములన్ని వేరగు స్థానమొకటె
నదులు మెలుదిరిగి నదిలో నణుగవలదె
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 99

గీ. మునులు యోగులు ఋష్యాది మానులెల్ల
భయము జెందిరి నేశక్తి పాశములకు
అట్టిమాయకు మోహిణి కంజలిడుదు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 100

గీ. నిజము జగమంచు దోచును నెరుగనపుడు
యెరిగినంతనె స్వప్నంబు కరణిదోచు
లేనెలేదంచు పూర్ణంబు లోనదోచు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 101

గీ. స్థూలగురుశిష్యు లిచ్చట జూడబడును
జ్ఞానమే గురువు శిష్యు డజ్ఞాన మచట
అచలమందున నీరెండు అసలులేవు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 102

గీ. జీవుడే లేదు మోక్షంబు జెందు టెవరు
బంధమే లేదు యోగాలు బట్టు టెవరు
అచలమున జీవసాధన లన్నిసున్న
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 103

గీ. కొమ్ములెప్పుడు కుందేలి కుండనట్లు
గొడ్డురాలికి బిడ్డలు పుట్టనట్లు
యెట్టిసృష్టియు పుట్ట దీ బట్టబయట
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 104

గీ. జీవు డుండినట్లు గురుని జేరినట్లు
బంధమీడియు ముక్తిని బడసినట్లు
తోచనేగాని కల్లయీ యచలమందు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 105

గీ. అవని సద్గురు నారాయణావధూత
శిష్యుడైనట్టి సూరయ్య చెలువుమీర
జెప్పి శతకంబు దేవ నీచేత నిడితి
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 106

గీ. ఎవరు వ్రాసిన దీనిని నెవరు విన్న
నెవరు నేర్చిన వారికి నెన్నరాని
భక్తివైరాగ్య మోక్షము ల్బడయగలరు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 107

గీ. మంగళము బ్రహ్మరూపాయ మంగళంబు
మంగళము విష్ణురూపాయ మంగళంబు
మంగళము రుద్రరూపాయ మంగళంబు
ధాత్రి సత్కీర్తి కంతేటి దత్తమూర్తి. 108

నారాయణసద్గురుచరణార్పణము.

సంపూర్ణము.



చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

గ్రంథపోషకులు

గుంటూరుతాలూకా పెదపరిమి గ్రామవాస్తవ్యులు

1 కటికల సాంబిరెడ్డిగారు

2 కొల్లి సంకారెడ్డిగారు

3 కొల్లి పిచ్చిరెడ్డిగారు

4 తుమ్మూరు తిరుపతిరెడ్డిగారు

5 ముళ్ళా కోటిరెడ్డిగారు

6 ముళ్ళా చినబాపిరెడ్డిగారు

12963